క్లుప్తంగా

హనుమాన్‌కు ప్రత్యేక పూజలు

మహేశ్వరం: మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి, అమీర్‌పేట్ గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో పలువురు దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, ధర్మకర్తలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీలు రఘుమారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అమీర్‌పేట్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య ముదిరాజ్, పూజారి తొండుపల్లి సంతోష్ శర్మ, వీరేశం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సాయినాథ్‌కు ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది పేదలకు మేలు జరుగుతోందని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం కాలనీకి చెందిన జయశ్రీకి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. వైద్యానికి అవసరమైన డబ్బుల కోసం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా, రూ. 2.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీని శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి లబ్ధిదారు భర్త సాయినాథ్‌కు అప్పగించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యంచారి, విజయ్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



అరవిందరెడ్డిని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఎల్బీనగర్: బీఎన్ రెడ్డి డివిజన్ ఎస్‌కేడీ నగర్ కాలనీలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో శనివారం నిర్వహించిన ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు నేత్రపర్వంగా సాగింది. ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ నిత్యహోమ పరిసమాప్తి, మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, అనంతరం స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం వంటి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందరెడ్డి ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు ఆయన్ను శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు అమరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, పురుషోత్తంరెడ్డి, జానకిరామారావు తదితరులు పాల్గొన్నారు.

తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు

మండల వ్యవసాయాధికారి అరుణకుమారి

ఆమనగల్లు: వరిలో వచ్చే తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి అరుణకుమారి సూచించారు. శనివారం ఆమె మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న ఇతర పంటలను పరిశీలించారు. అలాగే భాస్వరం కరిగించు జీవన ఎరువు వాడిన వరిపంటను ఆమె పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. వరిలో వచ్చే అగ్గితెగులు, ఆకు ఎండు తెగులు, ఆకు మచ్చ తెగులు నివారణకు ట్రై సైకలాజోల్ 0.6 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరినాటిన 25 రోజుల లోపు పటేరా గుళికలను వాడినట్లయితే కాండం తొలచు పురుగును నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, నారయ్య, రాములు, శ్రీశైలం, జంగమ్మ, అంజమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

యాచారం: చిన్నారుల ఆరోగ్యంపై తల్లితండ్రుల శ్రద్ధ అవసరమని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వబాల్యదశ, సంరక్షణ మరియు విద్య డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన నాటి నుంచే చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బలవర్ధక ఆహారం అందించి, క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చైతన్యం కల్పించాలని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ చూపిన అంగన్‌వాడీ చిన్నారులకు బహుమతులు అందజేశారు.

నూతన కాలనీలకు మౌలిక వసతులు

- విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి
- రూ.5.65కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీలకు మౌలిక వసతుల కల్పన బాధ్యత తమదేనని మంత్రి సబితారెడ్డి అన్నారు. శనివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో 5, 24, 25, 26వ డివిజన్లలో రూ.5.65కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకుపోతున్నామ ని చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్డు వెడెల్పు పనులు, వైకుంఠధామాల నిర్మాణం, చెరువుల సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కార్పొరేటర్లు బోయపల్లి దీపిక, రామిడి కవిత, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల కృష్ణ, సంరెడ్డి స్వప్న, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఏడాది నుంచే పాలిటెక్నిక్ తరగతులు

మహేశ్వరం: నియోజకవర్గ కేంద్రంలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు మంత్రి సబితారెడ్డిని ఆమె నివాసంలో కలిసి కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచే మహేశ్వరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్,ఐటీ మంత్రి కేటీఆర్ చొరవతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రస్తుతం అద్దె భవనం కావాలని కోరారు. దీంతో నాయకులు మండల కేంద్రంలోని శివమూర్తి బిల్డింగ్‌లో ప్రస్తుతం కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, రైతు బంధు కమిటీ జిల్లా సభ్యులు యాదయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు థామస్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, గొల్లూరు ఎంపీటీసీ సభ్యుడు రమేశ్, సర్పంచ్‌లు స్లీవారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మోతీలాల్ నాయక్, జెడ్పీటీసీ సభ్యుడు ఈశ్వర్ నాయక్, సీనియర్ నాయకులు ఎం.నవీన్, కరుణాకర్‌రెడ్డి, సీతారామ్ నాయక్, వీరా నాయక్, కిష్టయ్య, మంద కుమార్, రాజేశ్, లింగ్యా నాయక్, దేవులా నాయక్, రవి నాయక్, అంజయ్య గౌడ్, వెంకటేశ్‌యాదవ్, రాములు నాయక్, కృష్ణ, పాండునాయక్ పాల్గొన్నారు.

'రాజీనామా చేసి గెలవండి'

అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు చేస్తుండగానే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. 5వ డివిజన్ కార్పొరేటర్ దీపిక భర్త శేఖర్‌రెడ్డి, బాలాపూర్‌కు చెందిన 17వ డివిజన్ కార్పొరేటర్‌వ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. బాలాపూర్‌లో చూపించుకో నీ దమ్ము.. అల్మాస్‌గూడకు వచ్చి మీ పెత్తనం ఏంటి.? దమ్ముంటే రాజీనామా చేసి గెలువాలి అని ప్రభాకర్‌రెడ్డికి శేఖర్‌రెడ్డి సవాల్ విసిరారు. మంత్రి ఫొటో పెట్టుకుని గెలుస్తాం ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. అందే ధీటుగా కాంగ్రెస్ నాయకులు స్పందించారు. గుండాలను వెంట పెట్టుకుని మంత్రి ముందు బిల్డప్ ఇస్తున్నావా..? మీకు దమ్ముంటే మీ భార్య(దీపక)తో రాజీనామా చేయించి బరిలో దిగు.. రెండు వందల ఓట్లకు తగ్గకుంటా గెలిపించి చూపిస్తాం అన్నారు. ఓటమి భయంతో మాట్లాడుతున్నావంటూ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు శేఖర్‌రెడ్డిపై ఎదురు మాటలకు దిగారు. మీకు మంత్రి ఉంటే మాకు మేయర్ ఉంది ఖబడ్దార్ రేపటి నుంచి కాలనీలల్లో అడుగుపెట్టనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య తోపులాటతో పాటు మాటల యుద్ధం జరుగుతుండగా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. దీంతో ఎన్నికల వేడి పెరిగిందని పలువురు చర్చించుకున్నారు

గోశాల నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఐక్యత సేవ ఫౌండేషన్ సభ్యులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగూడెం లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో ఐక్యత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోశాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జి.శివశంకర్ మాట్లాడుతూ.. గోశాల నిర్మాణానికి ఐక్యత సేవ ఫౌండేషన్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలు ఆలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, రమాదేవి, రాము, రామకృష్ణ, సత్తయ్య, శివ, పూజారులు మురళీకృష్ణ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మోడల్' ప్రవేశ పరీక్షలు

మంచాల: తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్లలో ఆదివారం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కల్యాణ్ చక్రవర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తర గతిలో చేరే విద్యార్థులకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చేరే విద్యార్థులకు మధ్య హ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రవేశ పరీక్షలుంటాయన్నారు. Teanfanamr.cff.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల అభివృద్ధికి రూ.21.72 లక్షలు



పహాడీషరీఫ్ పాఠశాలను సందర్శించిన బీఆర్‌ఎస్ నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మంత్రి సబితారెడ్డి రూ.21.72లక్షలు మంజూరు చేశారని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కైసర్ బామ్, సూరెడ్డి కృష్ణారెడ్డి, సయ్యద్ యూసుఫ్ పటేల్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట, పహాడీషరీఫ్, జల్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆయా పాఠశాలల్లో వంట గదులు, టాయిలెట్స్ సమస్యలు పరిష్కరించేందుకు ఈ నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.ఎం.బేగ్ షాకీర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో రూ.1.47కోట్లు..

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పాఠశాలల పెయింటింగ్, టాయిలెట్స్, అదనపు గదుల మరమ్మతుల కోసం రూ.1.47కోట్ల నిధులు మంజూరు చేశారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్‌నగర్‌లోని పాఠశాల, భగత్‌సింగ్‌నగర్, పాఠశాల, చెరుకుతోటకాలనీ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలల్లో త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభమవుతాయని డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ తెలిపారు. శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన పాఠశాలను సందర్శించి నిధులు మంజూరు చేసిన విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయండి

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్



కందుకూరు: ఎంపీడీఓ, ఎంపీఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

మహేశ్వరం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ (టీపీఎస్‌ఎఫ్)జిల్లా అధ్యక్షుడు పెద్దింటి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీపీఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ, ఎంపీఓలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ఈ నెల 11తోనే ముగిసిందని.. అయినా నేటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదన్నారు. టీపీఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని.. 28నుంచి పూర్తి స్థాయిలో సమ్మె చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్‌ను సర్వీస్ కాలంగా పరిగణిస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డివిజన్ అధ్యక్షుడు జావీద్, మండల అధ్యక్షుడు గొల్లూరు రాము, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, పుష్ప, అనూష, రమ్య పరమేష్, నవీమ్, రాజు, విజయ్, శ్రీనివాస్, సుదర్శన్, మనోజ్, ధృవ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

కందుకూరు: నాలుగేళ్ల ప్రొబెషనరీ సమయం పూర్తైనందున ప్రభుత్వం తమను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ వెంకట్రాములు, ఎంపీఓ విజయలక్ష్మికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షుడు మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 28 నుంచి సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జనం మెప్పు పొందితేనే నాయకత్వం



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కమాండర్ సునీల్‌కుమార్

ఇండియన్ నేవీ కమాండర్ సునీల్ కుమార్

బడంగ్‌పేట్: పల్లవి గ్రూప్ పాఠశాలల్లో లీడర్‌షిప్ పోటీలు నిర్వహించారు. నాయకులుగా ఎంపికైన విద్యార్థుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఇండియన్ నేవీ కమాండర్ సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ప్రమాణ స్వీకారోత్సవం పూర్తైన అనంతరం ఆయన మాట్లాడారు. నాయకత్వం అనేది గుంజుకుంటే వచ్చేది కాదని.. జనం మెప్పుతోనే వస్తుందన్నారు. నూతన విద్యా సంవత్సరానికి పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గాల్, హౌస్ కెప్టెన్, క్రమశిక్షణ కెప్టెన్‌ను ఇలా అన్ని తరగతులకు ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలను ఎంపిక చేయడం వల్ల లీడర్‌షిప్ లక్షణాలు అలవడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ మర్క కొమురయ్య, ప్రిన్సిపాల్ శైలజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ నాగలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అంబేడ్కర్ ఆశయాలు సాధ్యం

దళితమోర్చా జాతీయ కార్యదర్శి సత్యకుమార్



సత్యకుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

హుడాకాంప్లెక్స్: దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు ఇస్తామని మోసం చేసి అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దళిత మోర్చా జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కొత్తపేట చౌరస్తాలో బీజేపీ అర్బన్ జిల్లా దళిత మోర్చా ఆధ్వర్యంలో రాత్రి జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వై.సత్యకుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాల సాధన బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తోందని తెలిపారు. రుణ నగదులో 35 శాతం సబ్సిడీ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా దళితమోర్చా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



సమావేశంలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, డీసీ మారుతీ దివాకర్

వనస్థలిపురం: ప్రభుత్వ కార్యక్రమాలను నామమాత్రంగా కాకుండా ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటెన్సివ్ శానిటేషన్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇంట్రడక్షన్ కార్యక్రమంలో భాగంగా శనివారం శారదానగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కాలనీ సమస్యలపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడం తప్ప పనులు మాత్రం జరగడం లేదన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేవీఎల్ఎన్ రావు, పలు విభాగాల అధికారులు, సీనియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఆచారి

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటపూర్‌లో శనివారం లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. బుసిరెడ్డి శిల్పారఘుమారెడ్డి, మొగిలిశెట్టి సరితాజగన్ దంపతులు కల్యాణం జరిపించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

హాజరైన నేతలు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బీఆర్‌ఎస్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మండల డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వీరిని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవ, బండ్లు తిప్పుట కార్యక్రమాలును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రమేశ్ యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు సునీత, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అంబాజీ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసమూర్తి, లక్ష్మారెడ్డి, సర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఆమనగల్లు: మాడ్గుల మండలం అందుగుల వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. మాడ్గుల సీఐ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. అందుగుల వాగు నుంచి ఇసుకను అక్రమంగా సమాచారం అందింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి దాడులు చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. ఈ మేరకు ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులు కొప్పుల చంద్రయ్య, నేనావత్ లాలుపై కేసు నమోదు చేశామని తెలిపారు.

అంబేడ్కర్ అందరివాడు

- బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ
- అంబేడ్కర్ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కృష్ణ

బడంగ్‌పేట్: బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా శనివారం బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రె కృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 32, 23, 20, 30, 22 డివిజన్లల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న 40 మంది మహిళా సిబ్బందికి చీరలను బహూకరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. బాబా సాహెబ్ కొందరివాడు కాదని అందరివాడని అన్నారు. మహారాష్ట్ర మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా మూడు రోజుల పాటు జయంత్యుత్సవాలు నిర్వహించుకునే అనవాయితీని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు హనుమంతరావు, నవీన్‌ఠాకూర్, జోగిరెడ్డి, తదితరులున్నారు.

రోడ్ల నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగు



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని సలాపూర్‌గ్రామంలో రూ.10లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం రూ.15లక్షలతో నిర్మించిన రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నియోజకవర్గ పరిధిలో 22 బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.36.93కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. నూతన పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దశరథనాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ విజయలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు ప్రియరమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ సంతోష, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరాంనాయక్, మంజుల, గోపాల్, నాయకులు శ్రీశైలం, శంకర్, పాండునాయక్, రమేశ్, పంతునాయక్, ప్రకాశ్, వాహిద్, జగన్, శ్రీను, టాక్య, చందు పాల్గొన్నారు.

నివాళి

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన సింగిల్‌విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్ తల్లి కూన అచ్చమ్మ (80) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెల్జాల్‌కు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పుష్ప గుచ్ఛాలుంచి నివాళి అర్పించారు. అనంతరం చంద్రధనకు చెందిన నిఖిల్‌కు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.